కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 7 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 279 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

మెటాన్యూమో వైరస్ కొత్తది కాదు

దీంతో భయపడాల్సిన పనిలేదన్న మంత్రి నడ్డా

2

త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం: ప్రధాని

2

ఏసీబీ విచారణకు ఒంటరిగా హాజరు కాలేను: కేటీఆర్

కేటీఆర్‌తో పాటు విచారణకు, అడ్వకేట్‌ను అడ్డుకున్న పోలీసులు

ఏసీబీ కార్యాలయంలో అరగంట పాటు హై డ్రామా

హైదరాబాద్ జనవరి 6 (నిఘా న్యూస్) ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోమారు నోటీసులు జారీ చేసింది. గచ్చిబౌలి ఓరియన్ విల్లాలో కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై రేపు హైకోర్టు తీర్పు: ఫార్ములా ఈ రేసు వ్యవహారానికి సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై న్యాయస్థానంలో వాదనలు ఇటీవలే ముగిశాయి. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం ఉదయం 10.30 గంటలకు తీర్పు వెలువరించనుంది. ఈడీ ముందు హాజరుకు

మరింత సమయం కోరిన కేటీఆర్ : ఫార్ములా-ఈ కేసులో విచారణకు హాజరయ్యేందుకు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్-ఈడీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సమయం కోరారు. కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని హైకోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు రిజర్వ్‌లో ఉందని న్యాయస్థానం

..మిగతా 2లో

బీజేపీ, కాంగ్రెస్‌కూ గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది: కేటీఆర్

2

మోడీతో కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలుస్తా

ప్రపంచంతో పోటీ పడతా

నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది

- మొత్తం మీద తెలంగాణ అభివృద్ధే ప్రధాన లక్ష్యం
- ఓల్డ్ సిటీ కాదు ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టాను
- చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి
- ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు వెల్లడి

హైదరాబాద్ జనవరి 6(నిఘా న్యూస్) ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా, అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోన్నైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని, ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడిరచారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అని తెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడిరది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధానిని

..మిగతా 2లో

ప్రతి ఇంటికి పూర్తి రాయితీతో

సోలార్ విద్యుత్తు

రాష్ట్రంలో ఏ కార్యక్రమం చేపట్టాలన్నా తొలుత కుప్పం నుంచే అమలు

ప్రశాంతమైన కుప్పంలో గత పాకులు విధ్వంసం సృష్టించారు

పీఎం సూర్యఘర్ సోలార్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన చంద్రబాబు

కుప్పం జనవరి 6 (నిఘా న్యూస్) రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా మొదట కుప్పంలో ప్రయోగించాకే రాష్ట్రమంతటా అమలు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పైలట్ ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ కింద కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వంద శాతం రాయితీ తో సౌర ఫలకలు ఏర్పాటు చేసి విద్యుత్ అందించడమే అందించడమే నా లక్ష్యం. కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి ఇంటికీ సోలార్ ప్యానల్స్ అమర్చుతాము. మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోవడం చాలా గొప్ప విషయం.మా చిన్నప్పుడు కరెంటు సరిగా ఉండేది కాదు. లాంతర్ల దగ్గర చదువుకునేవాళ్లం.కరెంటు ఎక్కడో ఉత్పత్తి అయ్యేది. దాన్ని మనం వాడుకునేవాళ్లం. కరెంటు పోతే బాధతో తిట్టేవాళ్లం. ఇప్పుడు మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే పరిస్థితికి వచ్చాం. రాష్ట్రంలో 20 లక్షల కుటుంబాలకు వారి ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి చేయాలని నిర్ణయించాం. నేను సోలార్, విండ్ కరెంటుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను.వీటి వల్ల కరెంటు ఉత్పత్తి చేస్తే చార్జీలు

..మిగతా 2లో

ఆన్‌లైన్‌లో రెరా వ్యవహారాలు

2

రెరా పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్

అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను

ప్రారంభించిన ప్రధాని

ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు

చర్లపల్లి జనవరి 6 (నిఘా న్యూస్) ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19

..మిగతా 2లో

జవాన్ల వాహనం పేల్చేసిన

మావోయిస్టులు

9 మంది మృతి

బీజాపుర్, జనవరి 6(నిఘా న్యూస్) ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లాలో జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు ఐఈడీ బాంబుతో పేల్చేశారు. ఈ ఘటనలో 8 మంది డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ -డీఆర్‌జీ సిబ్బందితోపాటు ఓ డ్రైవర్ మృతి చెందినట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మరో ఆరుగురికి గాయాలైనట్లు తెలుస్తోంది. దాడి జరిగిన సమయంలో వాహనంలో 15 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం. దాడికి గురైన బస్సులోని సిబ్బంది దంతెవాడ, నారాయణ్‌పుర్, బీజాపుర్‌లో యాంటీ నక్స లైట్ అపరేషన్ పూర్తి చేసుకుని బేస్ క్యాంప్‌నకు తిరుగు ప్రయాణ మయ్యారు. భద్రతా బలగాల కాన్వాయ్ బీజాపుర్‌లోని కుట్‌రూ హరదారిపై వెళుతున్న క్రమంలో అంబేలీ గ్రామం వద్ద మావోయి స్టులు ఐఈడీ పేల్చేశారు. భారీ పేలుడు ధాటికి కాన్వాయ్‌లోని ఓ వాహనం చెల్లాచెదురుగా పడిపోయింది. దీంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. పేలుడు జరిగిన ప్రాంతంలో పెద్ద గుంత ఏర్పడిది. దీనిపై సమాచారం అందుకున్న వెంటనే సహాయక చర్యల కోసం ఘటనాస్థలికి రీఇన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్‌ను పంపించి నట్లు ఐజీ సుందర్‌రాజ్

..మిగతా 2లో

రౌడీల్లా ప్రవర్తిస్తున్న ప్రతిపక్షాలు

రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

సంక్రాంతికల్లా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు

ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి

2

కారులో పెట్రోల్ పోసుకుని...

నిప్పంటించుకున్న ప్రేమ జంట

తల్లిదండ్రులకు చెబుతానని ఓ ఆగంతుకుడి బెదిరింపులు

భయపడ్డ ప్రేమజంట

ఘట్ కేసర్ జనవరి 6(నిఘా న్యూస్) ఓ ఆగంతకుడి బ్లాక్ మేయిల్‌కు భయపడ్డ ఓ ప్రేమజంట కారుకు నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం

..మిగతా 2లో

ప్రతి ఇంటికి పూర్తి రాయితీతో సోలార్ విద్యుత్తు

మొదటి పేజీ తరువాయి...

తగ్గుతాయి. 100 శాతం సోలరైజేషన్ చేసేందుకు అధునాతన కాన్సెప్ట్ తో ముందుకొచ్చిన ఐఐటీ కాన్పూర్ వారిని అభినందిస్తున్నాను.

మన ఇంటిపైనే విద్యుత్ తయారీ.

సూర్యఘర్ ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేందుకు సబ్సిడీ వస్తుంది. ఒక్కో కిలో వాట్ కు రూ. 30 వేలు చొప్పున రూ.60 వేలు ఇస్తారు. అయితే రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తికి రూ. లక్షా 10 వేలు ఖర్చవుతుంది. దీనివల్ల నెలకు 200 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చు. మీరు 60 యూనిట్లు కరెంటు వాడితే రూ. 200 నుంచి 300 బిల్లు కడుతున్నారు. మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోగలిగితే 60 యూనిట్లు వాడుకుని మిగిలిన 140 యూనిట్లు గ్రిడ్ కు ఇవ్వొచ్చు. నాలుగైదు ఏళ్లు మీరు ఉత్పత్తి చేసిన కరెంటును గ్రిడ్ కు ఇస్తే మీరు వాడుకున్న కరెంటు ఉచితంతో పాటు, ఐదేళ్ల తర్వాత ఆ ప్యానెళ్లు మీ సొంతమవుతాయి. పైగా మీకు ఏడాదికి రూ.5 వేల వరకూ ఆదాయం వస్తుంది. ఖర్చు లేకుండా ప్యానెల్స్ పెట్టడంతో పాటు నిర్వహణ బాధ్యతలు కూడా డిపార్ట్ మెంట్ తీసుకుంటుంది. సోలార్‌తో విద్యుత్ ఉత్పత్తి వల్ల ఇళ్లకు, వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇవ్వొచ్చు.

కాలుష్య కోరల్లో చిక్కుకున్నాం

క్యాన్సర్ వంటి వాటికి కాలుష్యమే కారణం. మనం తినే తిండి, పీల్చే గాలి మొత్తం కాలుష్యమే. ఎరువులతో పండించిన పంట తిని మనం రోగాల బారిన పడుతున్నాము. పొల్యూషన్ లేకపోతే 100 ఏళ్లు జీవించవచ్చు. ఇళ్ల చుట్టూ చెత్తాచెదారం వేయడంతో రోగాల బారిన పడుతున్నాము. చెట్లను పెంచాలి. ఆ గాలి పీల్చితే మీ ఆరోగ్యం బాగుంటుంది. మన కుప్పం నియోజకవర్గంలో కొన్ని చోట్ల 1200 అడుగుల లోపల నీరు ఉంది. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది జూన్ నాటికి హంద్రినీవా పూర్తి చేసి కృష్ణా జలాలు కుప్పం నియోజక వర్గానికి తీసుకొస్తాము. రాబోయే కాలంలో కుప్పం మొత్తం ఎలక్ట్రికల్ సైకిల్స్ రాబోతున్నాయి. కుప్పం నియోజకవర్గంలో పెట్రోల్ బంకుల మాదిరి చార్జింగ్ స్టేషన్లు పెడతాం.

ఐదేళ్లలో కుప్పంలో అరాచకం సృష్టించారు.

ప్రశాంతతకు మారుపేరైన కుప్పం నియోజకవర్గంలో గత ఐదేళ్లలో విధ్వంసాలు సృష్టించి, ప్రజలను ఇబ్బందులపాలు చేశారు. ఇష్టానుసారంగా ఎవరైనా తోకలు జాడిస్తే కట్ చేస్తా. కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని సీఎం చంద్రబాబు అన్నారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని

మొదటి పేజీ తరువాయి...

ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్ తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రీజనల్ రైలు కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సాకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుంది. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. 1 ట్రిలియన్ ఎకానమీ కాంట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

ఆన్‌లైన్‌లో రెరా వ్యవహారాలు

విజయవాడ జనవరి 6(నిఘా న్యూస్) ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. రెరాలో ఆలస్యాలపై వచ్చిన ఫిర్యాదులపైస్పందిస్తూ రెరా అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండిరగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండిరగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తు దారులను వేధింపులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండిరగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబంధించి అనేక వినతులు వచ్చాయని 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడంలేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాలపై వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అథారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం' అని మంత్రి వెల్లడిరచారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖాస్తులు పెండిరగ్‌లో ఉండగా ఈ నెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు. తణకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శుక్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమీషనర్‌లతో మాట్లాడానని సోమవారం సాయంత్రం కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ నెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండిరగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని, అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. అన్ని రకాల నిబంధనలు పరిశీలించి సరళ తరం చేస్తామన్నారు. సెంట్రల్ యాక్ట్ ప్రకారం లిబరైజ్ చేస్తున్నామని వెల్లడిరచారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించి నిర్మాణాలు చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా మంది బిల్డింగ్‌లు నిర్మించారని, సెంట్రల్ యాక్ట్ ప్రకారం మార్పులను రెరా సూచనలు చేస్తుందన్నారు. బిల్డర్లకు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. కోర్టులో ఉన్న అంశాలు అక్కడ పరిష్కారం అయ్యాకే అనుమతి ఇస్తామని తెలిపారు. నూతననంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ' రెరాపై ఫిర్యాదులు వచ్చాయనే నేను పరిశీలించాను. యాక్ట్‌లో లేని అంశాలు కొన్ని పెట్టినందున కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

రౌడీల్లా ప్రవర్తిస్తున్న ప్రతిపక్షాలు

వరంగల్ జనవరి 6(నిఘా న్యూస్) రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర పక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడిరచారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడిరచారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండిరచిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

మోడీతో కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలుస్తా ప్రపంచంతో పోటీపడతా

మొదటి పేజీ తరువాయి...

కోరానని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రోను శంషాబాద్‌కు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

మెటాన్యూమో వైరస్ కొత్తది కాదు

దీంతో భయపడాల్సిన పనిలేదన్న మంత్రి నడ్డా

న్యూఢిల్లీ జనవరి 6 (నిఘా న్యూస్) మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ వైరస్ గురించి ఎవరూ ఆందోళనపడొద్దని, ఇది కొత్త వైరస్ కాదని, దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అన్నారు. 2001లో తొలిసారి గుర్తించిన ఈ వైరస్ ప్రపంచ వ్యాప్తంగా చాలా ఏళ్లుగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలను అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తూ నడ్డా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇది కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారు. ఇది 2001లో మొదటి సారిగా గుర్తించబడిరది, ఇది చాలా సంవత్సరాల నుండి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోంది. గాలి ద్వారా, శ్వాస ద్వారా వ్యాపిస్తుంది. ఇది అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. శీతాకాలం, వసంత ఋతువులో ఈ వైరస్ ఎక్కువగా వ్యాపిస్తుందని జేపీ నడ్డా చెప్పారు. కర్ణాటక, గుజరాత్‌లకు చెందిన ముగ్గురు పిల్లలకు పాజిటివ్ అని తేలిన తర్వాత జేపీ నడ్డా నుంచి ఈ ప్రకటన వచ్చింది. భారత ఆరోగ్య సంస్థలు పరిస్థితిని చురుకుగా పర్యవేక్షిస్తున్నాయని నడ్డా చెప్పారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చ్కెనా ఇతర దేశాల పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు. దేశంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్ల గణనీయమైన పెరుగుదల లేదని కేంద్రమంత్రి చెప్పారు.

త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం: ప్రధాని

హైదరాబాద్ జనవరి 6 (నిఘా న్యూస్) భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

కారులో పెట్రోల్ పోసుకుని.. నిప్పంటించుకున్న ప్రేమ జంట

మొదటి పేజీ తరువాయి...

జరిగింది. సంచలనం సృష్టించిన సంఘటన వివరాలు ఘట్ కేసర్ ఇన్ స్పెక్టర్ పరుశురాం తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధి ఘనపూర్ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డులో యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జమిలాపేట్ కు చందిన పర్వతం శ్రీరామ్(25) పోచారం మున్సిపాలిటీ నారపల్లి సమీపంలో సైకిల్ రిపేరింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. అక్కడే ఉంటున్న ఓ బాలికతో అయిన పరిచయం ప్రేమగా మారింది. కాగ ఇద్దరి ప్రేమ వ్యవహారం బాలిక సమీప బంధువు పోచారం మున్సిపాలిటీ మక్త గ్రామానికి చెందిన ఓ యువకుడు(చింటు) వీరి ప్రేమ విషయం తెలుసుకుని తల్లిదండ్రులకు చెప్పుతానని గత 15 రోజులుగా బెదిరింపులకు దిగాడు. అడిగినన్ని డబ్బులు ఇస్తే తప్ప ఊరుకునేది లేదని బ్లాక్ మేయిల్ చేయటంతో శ్రీరామ్ దగ్గర ఉన్న లక్షా 35 వేలు యిచ్చారు. అయినా బాలికకు ఫోను చేసి మరిన్ని డబ్బులు కావాలని మీ తల్లిదండ్రులకు చెప్పితే ఎమవుతుందో తెలుసుగా అంటు డబ్బులు డిమాండ్ చేయటం మొదలు పెట్టాడు. లేకుంటే మీ వాళ్ల దగ్గర అడుగి ఇవ్వు అంటు బెదిరించాడు. గోల్డ్ రింగ్ తప్ప తమ ఏమి లేదని చెప్పగా అది కూడ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఎన్ని యిచ్చినా అడుగుతునే ఉంటాడు. లేదంటే తల్లిదండ్రులకు చెప్పుతాడని విషయం తెలిస్తే చంపేస్తారని భయపడ్డ ప్రేమ జంట చనిపోదామని నిర్ణయించుకున్నారు. దీంతో సోమవారం ఉదయం బోడుప్పల్ కు చెందిన శ్రీరామ్ మిత్రుడు నవీన్ కు చెందిన ఎర్టిగా(టీఎస్08 జేయు1163)కారును అడిగి తీసుకున్నాడు. ఇద్దరు కలిసి సాయంత్రం 6 గంటల సమయంలో ఘనపూర్ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డుకు చేరుకుని వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను కారులో పోసుకుని నిప్పంటించుకున్నారు. దీంతో మంటలు అంటుకుని పేలుడు సంభవించింది. శ్రీరామ్ మంటలకు తట్టుకోలేక డోర్ తీసుకుని బయటకు వచ్చి రోడ్డుపై కుప్పకూలి అక్కడిక్కడే మృతి చెందగా బాలిక మంటలో పూర్తిగా ఆహుతీ అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఫైర్ ఇంజన్ రప్పించి మంటలు ఆర్పివేశారు. మృతుడు జరిగిన విషయాన్ని బాలిక తల్లిదండ్రులు, అతని బంధువులకు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏసీబీ విచారణకు ఒంటరిగా హాజరు కాలేను: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

తీర్పు వెలువరించేంతవరకు సమయం ఇవ్వాలని కోరారు. రేపు విచారణకు హాజరు కావాలని తనకు ఇచ్చిన నోటీసులపై స్పందించిన కేటీఆర్ ఈ మేరకు ఈడీకి సమాధానం పంపారు. మాజీ మంత్రి కేటీఆర్ నివాసంలో ఎసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో రాయదుర్గం ఓరియన్ విల్లా దగ్గర హడావిడి నేలకొంది ఎటువంటి సోదాలు జరగడం లేదని ఏసీబీ ఉన్నతాధికారులు నోట్ రిలీజ్ చేశారు. అరున్నర ఏడు గంటల మధ్యలో ఇద్దరు ఏసీబీ అధికారులు రాయదుర్గం ఓరియన్ విల్లాస్‌కు వచ్చి తొమ్మిదో తేదీన ఏసీబీ కార్యాలయంకు రావాలని కేటీఆర్‌కు నోటీసులు అందజేశారు

ఏసీబీ కార్యాలయం వద్ద నాటకీయ పరిణామాలు :

ఫార్ములా ఈ-రేసు వ్యవహారం కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో విచారణ కోసం సోమవారం ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకున్నారు. న్యాయవాదితో వస్తున్న కేటీఆర్‌ను పోలీసులు అడ్డుకోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఏసీబీ కార్యాలయానికి న్యాయవాదికి అనుమతి లేదని బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి కేటీఆర్‌కు వివరించారు. న్యాయవాది అనుమతి నిరాకరణపై రాతపూర్వకంగా ఇవ్వాలని పోలీసులను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు. తన వాదనను ఇప్పటికే హైకోర్టుకు వెల్లడించామని ఆయన తెలిపారు. న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసిందని ఏసీబీ అధికారులకు కేటీఆర్ వివరించారు. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగం పై గౌరవంతోనే ఏసీబీ ఆఫీస్‌కు వచ్చామని కేటీఆర్ అన్నారు. న్యాయవాదిని తీసుకెళ్లడం రాజ్యాంగపరంగా తనకు ఉన్న హక్కు అని వివరించారు. న్యాయవాదిని అనుమతించబోమని ఏసీబీ వాళ్లు చెప్పాలని కానీ పోలీసులు ఎందుకు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

జవాన్ల వాహనం పేల్చేసిన మావోయిస్టులు

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఇదిలా ఉండగా, గత రెండేళ్లలో భద్రతా సిబ్బందిపై నక్సలైట్లు జరిగిన అతిపెద్ద దాడి ఇదేనని ఓ అధికారి వెల్లడించారు. మావోయిస్టుల చేసిన ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ స్పందించారు. "బీజాపుర్‌లో నక్సలైట్లు జరిపిన దాడిలో 8 మంది జవాన్లు వీరమరణ పొందారనే వార్త చాలా బాధాకరం. అమరుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. అమరులైన జవాన్ల ఆత్మలకు శ

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జనవరి 6 (నిఘా న్యూస్): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ గ్రామానికి చెందిన కుమ్మరి నాగజ్యోతి 4 వేల చెక్కును అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. అలాగే పేదల సంక్షేమం అభ్యున్నతి లక్ష్యంగా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పూర్తి పారదర్శకతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుకి అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి బేతయ్య కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చర్చ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

బాలాపూర్, జనవరి 6 (నిఘా న్యూస్): కుర్మల్ గూడలో చర్చ్ కి స్థలం కేటాయించాలని వాయిస్ ఆఫ్ ఇమ్మానుయెల్ చర్చ్ తరఫున క్రిస్టియన్ జెఏసి రాష్ట్ర ఛైర్మెన్ జీలకర్ర రవికుమార్, స్థానిక సంఘ పాస్టర్ బంగారి రమేష్, మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చర్చ్ లో చాల సంవత్సరాలుగా ప్రార్థనలు జరుతున్నాయని, ఈ చర్చ్ కి స్వంత స్థలం లేనందున ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే అధికారులతో సంప్రదించి స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లుగా వారు తెలిపారు..

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

21వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి

పహాడీషరీఫ్, జనవరి 6 (నిఘా న్యూస్): ప్రజల సమస్యల పరిష్కారాన్ని నిరంతర కృషి చేస్తున్నట్లు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డులో రూపాయలు రూ. 39 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీలో పర్యటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మండలాల్లో, మున్సిపల్ కార్పొరేషన్లలో, మున్సిపాలిటీలో కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం జరిగింది అన్నారు. నిరంతరం ప్రజల సేవలోనే ఉంటారన్నారు. సంక్షేమం కోసం ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎన్ని కోట్లు అయినా ఖర్చు వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లపు శంకర్, బీఆర్ఎస్ నాయకులు షర్ఫుద్దీన్ అహ్మద్, యంజాల జనార్ధన్, సయ్యద్ హుస్సేన్ మన్సూర్ అలీ, బర్కత్ అలీ సయ్యద్ ఇద్రీష్, ఆరిఫ్ అలీ, నాగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు

హాజరైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మౌలాలి, జనవరి 6 (నిఘా న్యూస్): మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ గ్రౌండ్ నందు నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో కాలనీలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేశ్ గౌడ్, అమరేంద్ర బాబు వెంకన్న గౌడ్, రాంప్రదీప్, శ్రీనివాస్, చంద్రశేఖర్, కృష్ణమోహన్, శేఖర్, రంగసాయి మురళీకృష్ణ, శ్రీనివాస్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- యాదవ కార్పొరేషన్ లో కురుమలను భాగస్వామ్యం చేయడం అన్యాయం
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన నేతలు
- కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ

కరీంనగర్, జనవరి 6 (నిఘా న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం, కానీ కురుమ కులం వేరు బీసీ బి సీరియల్ నెంబర్ 11 , యాదవ కులం వేరు బి సి డి సీరియల్ నెంబర్ 33. ప్రస్తుతం కులాల వారిగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో కురుమ గొల్ల (యాదవ) కలిపి యాదవ కార్పొరేషన్ అని మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కురుమ కులం వేరు, యాదవ కులం వేరు ఈ రెండు కులాల మధ్యలో వివాహ/ పెళ్లి ఎలాంటి సంబంధాలు గాని, ఇతర సంబంధాలు బంధుత్వాలు కానీ లేవు. కురుమ కుల వృత్తి గొర్రెల పెంపకంతో పాటు దక్కన్ జాతి తెలంగాణ గొర్రెల ఉన్నిని కట్ చేయడం, ఆ ఉన్నితో దారం తయారు చేసి గొంగల్లు నేయడం, అమ్మకం. అలాగే గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాలు వూల్ బోర్డ్ కురుమలకు మాత్రమే ఉండేది. ఈ వృత్తి యాదవులు చేయరు. కానీ ప్రస్తుతం యాదవ కులం, కురుమ కులం ఒకటే అనే రీతిలో ఒకటే అనే పద్ధతిలో ఒకటే అనుకోని యాదవ కార్పొరేషన్ అని పెట్టి కురుమలను కూడా అందులోనే చూపించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గుర్తించి కురుమలకు వేరే కార్పొరేషన్, యాదవులకు వేరే కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం ఆడహాట్ కమిటీ అధ్యక్షుడు కడారి అయిలయ్య కురుమ, జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రె రాజు కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ, నగర కురుమ సంఘం అధ్యక్షులు కర్రె శ్రీనివాస్ కురుమ, విద్యా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు సేవెళ్ల కొమురయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాక్షులు ఈరల్ల విజయ్ కుమార్ కురుమ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పంబ్బాల్ల వీరయ్య కురుమ, సాయిళ్ళ రాజ మల్లయ్య కురుమ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రజకుల రాష్ట్ర సదస్సు కరపత్రం ఆవిష్కరణ
- రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు

ఉప్పల్, జనవరి 6 (నిఘా న్యూస్): రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ లో ప్రభుత్వ హామీల అమలు కోసం జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అమలు చేయాలని రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో జీ.వో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి ప్రభుత్వం పాత బకాయిలు చెల్లించక పోవడంతో విద్యుత్ అధికారులు అనేకచోట్ల వృత్తిదారులని పాత బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ, బెదిరిస్తున్నారని సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాత బకాయిలు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రజకుల సమస్యలపై సదస్సులో చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను ఏబిసిడి వర్గీకరణ చేసి, జరగబోయే స్థానిక ఎన్నికల్లో అత్యంత వెనుకబడిన వృత్తి కులాలకు అవకాశాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ రిజర్వేషన్లను ఏ,బి,సి,డి వర్గీకరణ చేయాలని, అదేవిధంగా రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సౌదారం సుభద్ర, జిల్లాప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్,కోశాధికారి సట్టు రవి, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కమిటీ నాయకులు, ఉమా,ఏ సదానందం,ఎన్ రమేష్, ఏ లింగం,ఎస్ బిక్షపతి, పరకాల సారయ్య, ఆర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు

హైదరాబాద్, జనవరి 6 (నిఘా న్యూస్): తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ 2025 టేబుల్ క్యాలెండర్ ను సోమవారం టిపియుఎస్ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని పేద పద్మశాలీ విద్యార్థులకు, పేద పద్మశాలీలకు ఆర్థిక సహకారం అందించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని వారి వారి పరిధిలో సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఇటీవలే రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఎన్నికలలో గెలిచిన ఎల్. నీరజాక్షిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు యాదగిరి, సంస్థాగత కార్యదర్శి శిరందాసు యాదగిరేందర్, ఉపాధ్యక్షులు గుండు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కడవేరు లక్ష్మీపతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శిరందాసు కృష్ణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉష కోయల, రాజేందర్, తిరుమల విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బాసబత్తిని రాజేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర వెంకటేష్, పులిపాటి భాస్కర్, మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జట్ల భాస్కర్ హైదరాబాద్ జిల్లా విశ్రాంత అధ్యక్షులు వడ్డేపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా సమగ్ర అభివృద్ధికి ఉద్యమ ప్రణాళిక

సిపిఎం 12వ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సిపిఎం జిల్లా కార్యదర్శిగా జి.చంద్రశేఖర్

కడప, జనవరి 6 (నిఘా న్యూస్): కడప నగరంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా మహాసభలు చేసిన నిర్ణయాలను మహాసభలో నూతనంగా ఎన్నికైన సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మహాసభ ఎన్నుకున్న నూతన కమిటీని, తీర్మానాలను విడుదల చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ, కడప జిల్లా లాంటి ప్రాంతాల సమగ్ర బుద్ధికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి, ఖర్చు చేసి, శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని, పరిశ్రమలు ప్రాజెక్టులు, ఉపాధి అవకాశాలు ఏర్పాటుకు ప్రభుత్వాల కృషి చేయాలని ఈ మహాసభలకు వచ్చిన ప్రతినిధులు చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించారు. నూతన కమిటీ జి.చంద్రశేఖర్, ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జి.శివకుమార్, వి.అన్వేష్, కే.సత్యనారాయణ, బి.ఆర్.రాజా, కే.శ్రీనివాస్ రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, కే.శ్రీను, బి.లక్ష్మీదేవి, బి.ఆర్. రాహుల్, పి.చాంద్ భాషా, ఎస్.గౌసియా బేగం, లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది అన్నారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కుగా జిల్లా వ్యాప్త ఉద్యమంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో విస్తృతంగా ఉన్న నాపరాయి ముడి ఖనిజం ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, అపారంగా ఉన్న

ఇనుప ఖనిజం ఆధారంగా కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రంలో ఇండస్ట్రియల్ కారిడార్ ప్రభుత్వ ప్రోత్సాహంతో అనేక రకాల పరిశ్రమలు రావడానికి ప్రోత్సహించాలని, ఎంఎస్ఈఎం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అమరావతికి తరలించకుండా ఆపాలన్నారు.

కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరించిన నర్సారెడ్డి

తూప్రాన్, జనవరి 6 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, క్యాలెండర్ ను ముద్రించడం జరిగింది. ఈ క్యాలెండర్ ను మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆవిష్కరించారు. 2025 కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మున్సిపల్ పాలకవర్గం పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ భర్త మామిళ్ళ కృష్ణ సిద్ధిరాములు గౌడ్, పెంట గౌడ్, జింక మల్లేశం, ముఖ్య నాయకులు.

మండల పెర్టిలైజర్స్ సంఘం అధ్యక్షుడిగా సత్తిబాబు

గోకవరం, జనవరి 6 (నిఘా న్యూస్): గోకవరం మండలం ఎరువులు విత్తనముల వ్యాపారులు బత్తుల సత్తిబాబు నేతృత్వంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడిగా సత్తిబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సెక్రటరీగా లింగంపల్లి సుబ్బారావుని నియమించారు. ఈ సందర్భంగా బత్తుల సత్తిబాబు మాట్లాడుతూ సభ్యులందరికీ అండదండగా ఉంటానని, వారికి ఏ సమస్యలు వచ్చినా అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించండి

వైరా పట్టణ కమిటీ సమావేశంలో భూక్యా వీరభద్రం

వైరా, జనవరి 6 (నిఘా న్యూస్): ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ఆదరించి తెలంగాణ రాష్ట్రం నాలుగవ మహాసభల జయప్రదానికి అందరూ సహకరించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం మచ్చా మణి అధ్యక్షతన స్థానిక బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ప్రజల సమస్యలతో పాటు రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించే భవిష్యత్తు పోరాటాలు కోసం ప్రజలు గడపగడపకు సిపిఎం కార్యక్రమాన్ని ఆదరించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు బొంతు సమత, హారి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, గుమ్మా నరసింహారావు, తోట కృష్ణవేణి, షేక్.నాగుల్ పాషా, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

రేపటి కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు 11కు వాయిదా

శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి

శ్రీకాకుళం, జనవరి 6 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారి షెడ్యూల్ అనుసరించి శ్రీకాకుళం జిల్లాలో జనవరి 8వ తేదీన జరుగునున్న పోలీస్ కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు వైకుంఠ ఏకాదశి, ఇతర శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జనవరి 11 వ తేది నాటికి పోలీస్ కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు వాయిదా వేయడం జరిగిందని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవి మహేశ్వర రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. జనవరి 8 తేదీన హాజరు కావలసిన అభ్యర్థులు 11వ తేదీన హాజరు యధావిధిగా కావలసిందిగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ షెడ్యూల్ మేరకు జనవరి 8 తేది మినహా మిగిలిన తేదీల్లో దేహ దారుఢ్య పరీక్షలు యదావిధిగా జరుగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.కావున కాల్ లెటర్ లో తెలిపిన నిర్దేశించిన తేదీలు, సమయానికి అభ్యర్థులు హాజరు కాగలరని జిల్లా ఎస్పీ తెలిపారు.



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డిని హాఫిజ్ పేట్ కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

-శేరిలింగంపల్లి, జనవరి 6 (నిఘా న్యూస్):

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

తూప్రాన్, జనవరి 6 (నిఘా న్యూస్): తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంగా గజ్వేల్ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ప్రత్యేక చొరవతో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి ప్రోద్బలంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి, 59వేల రూపాయలను చెక్కును తిరుమల స్వామికి అందజేయడం జరిగింది. పేదలకు కొండంత అండగా సీఎం సహాయనిధి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిండ్ల కృష్ణ, ఎండి.ఉమర్, బొంది సిద్ధిరాములు, దామోదర్ రెడ్డి, తిమ్మాపురం నర్సింలు, బొల్లు నాగులు, మామిండ్ల శ్రీనివాస్, ఎన్.శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

న్యూ హేమానగర్ ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

బోడుప్పల్, జనవరి 6 (నిఘా న్యూస్): బోడుప్పల్ న్యూ హేమ నగర్ ముదిరాజ్ సంఘం-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మకు సుగుణ, 22వ డివిజన్ కార్పొరేటర్ దొంతర బోయిన మహేశ్వరి, బొమ్మకు బాలయ్య, ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షురాలు మన్నే రేవతి, మేడ్చల్ జిల్లా మురారి సంఘం అధ్యక్షులు దొంతర బోయిన కృపా సాగర్, ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకుడు దొంతరబోయిన ఆనందబాబు ముదిరాజ్, న్యూ హేమానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె అంజయ్య, జనరల్ సెక్రెటరీ దొంత బోయిన శ్రీనువాసు, సురేష్ దైవదిని బిక్షపతి ముదిరాజ్ సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో ఇసుక వ్యాపారం: ఐదు వేల జరిమానా

ఇసుక, ఇటుకలను తరలించాలని జిహెచ్ఎంసి హెచ్చరిక

అంబర్ పేట, జనవరి 6 (నిఘా న్యూస్): 'ప్రభుత్వ స్థలంలో ఇసుక వ్యాపారం అనే శీర్షికతో నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ అధికారులు స్పందించారు. అంబర్ పేట బతుకమ్మ కుంట రమణ కేంద్రం ఎదురుగా ప్రభుత్వంలో ఇసుక వ్యాపారం చేస్తున్న ప్రాంతాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నిబంధనలు విరుద్ధంగా ఇసుక వ్యాపారం చేస్తున్న వారికి మెడికల్ ఆఫీసర్ ఐదువేల జరిమానా విధించారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చేస్తున్న ఇసుక వ్యాపారాన్ని వెంటనే అక్కడి నుంచి తరలించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని మెడికల్ ఆఫీసర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ హరినాథ్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం

హాజరైన మండల విద్యాధికారి ఎస్ జయరాములు.

పెబ్బేరు, జనవరి 6 (నిఘా న్యూస్): పెబ్బేరు పట్టణంలో జడ్పీహెచ్ఎస్ లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి ఎస్ జయరాములు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ లు ఉపాధ్యాయులో ఉన్న సందేహాలను నివృతి పరిచేలా ఉండాలని,ప్రతి ఉపాధ్యాయుడు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ లో పాల్గొని విద్యలో వివిధ నైపుణ్యాలు నేర్చుకోవాలని, మారుతున్న కాలానుగుణంగా మార్పులకు అనుగుణంగా విద్యలో మెలుకువలు నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు,గుమ్మడం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని సజ్జనాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇంట్లో అక్రమంగా నిలువ చేసిన 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిటి ఆనంద్ పంచనామా అనంతరం శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు.

-నారాయణపేట, జనవరి 6 (నిఘా న్యూస్):

ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

ఉత్తరాంధ్ర వైభవాన్ని చాటి చెబుదాం

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాఖపట్నం, జనవరి 6 (నిఘా న్యూస్): ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయం చేద్దామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈనెల 8 తేదీన విశాఖపట్నం రానున్న నేపథ్యంలో సహచర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి విశాఖ సర్క్యుట్ హౌస్ లో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా చేద్దామని అన్నారు. ఉత్తరాంధ్ర వైభవాన్ని చాటి చెప్పే విధంగా ఉండాలని అన్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందరూ సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు

సీఎం రమేష్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్థానిక నేతలు పాల్గొన్నారు.

తాళ్లూరు ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలి

యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి: పాతం శెట్టి

గోకవరం, జనవరి 6 (నిఘా న్యూస్): ఎన్నికల ముందు గెలిచిన వెంటనే ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకువచ్చి తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకం ప్రధాన సమస్య సిమెంట్ పైప్ లైన్ తీసివేసి ఎమ్మెస్ ఐరన్ పైప్ లైన్ వేయడంతో పాటు ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు మొదలగు అన్ని పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతన్నలకు తోడుగా అండగా ఉంటామన్నారు. గెలిచాక ఈ ఒక్క పంటకు విరామం ఇవ్వండి అని శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ రైతులకు మాట ఇచ్చి ఆరు నెలలైనా నేటి వరకు నిధులు మంజూరు జరగకపోవడం దురదృష్టకరం.ఇప్పటికైనా తక్షణం నిధులు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టించి రాబోయే ఖరీఫ్ పంటకు రైతులకు సాగునీరు అందివ్వాలని పాతం శెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా ఐరన్ పైప్ లైన్ వేసేటప్పుడు

బయటకు తీసిన పాత సిమెంట్ పైపులను వృధా కాకుండా నియోజకవర్గంలో ఉన్న రైతుల పొలాలకు పంట కాలువలలో, కల్వర్టుల నిర్మాణానికి వినియోగించాలని రైతుల పక్షాన పాతం శెట్టి సూర్యచంద్ర కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

మృతుల కుటుంబాలకు కంబాల చేయూత

గోకవరం, జనవరి 6 (నిఘా న్యూస్): ఇటీవల మృతి చెందిన దళిత కుటుంబ సభ్యులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం 50 కిలోల బియ్యం అందజేశారు. గోకవరం గ్రామంలోని పాతగుబ్బలమ్మగుడివీధి, అరుంధతి కాలనీకి చెందిన చీపురుపల్లి నాగరాజు ఇటీవల మృతి చెందాడు. అతని కార్యం నిమిత్తం వారి భార్య లక్ష్మీ రాజ్యం, కుటుంబ సభ్యులకు, 5 నగదు, 25 కిలోల బియ్యం బస్తాను రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, ఇనకోటి బాపన్న దొరద్వారాసోమవారంఅందజేశారు.అలాగే గోకవరం గ్రామం బంగాళపేటకు చెందిన మద్దా డేవిడ్ రాజ్ ఇటీవలే మృతి చెందాడు. అతని కార్యం నిమిత్తం కుటుంబ సభ్యులకు నగదు తో పాటు నిత్యావసర సరుకులను కంబాల శ్రీనివాసరావు, వరసాల ప్రసాద్ ఇనకోటి బాపన్న దొర ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, మందపాటి సతీష్ కుమార్, ఏనుగుల శ్రీను, బరకట్టి రాజు కొల్లపు చందు పిల్లి హర్ష, తారక్ మోహన్, వజ్రంగి మురళి తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణ పై అవగాహన

జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిణి డా.వై.పవిత్ర

వికారాబాద్, జనవరి 6 (నిఘా న్యూస్): మాతా శిశు సంరక్షణను అనుసరించి ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో, ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహావీర్ వైద్య కళాశాల ఆడిటోరియంలో ఆరోగ్య కార్యకర్తలకు సురక్షిత మాతృత్వంను అనుసరించి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలన్నారు. మాతా శిశు మరణాలు తగ్గించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అర్మాన్ స్వచ్ఛంద సంస్థ డాక్టర్ సంతోషిని, ఆర్మన్ సంస్థ సభ్యులు దేబాంజలి సహా, శ్వేతాతంపన్, డాక్టర్ బి.బి.జానీ, జిల్లా ఆరోగ్య

ఉప విస్తరణ అధికారి వి.శ్రీనివాసులు, స్టాటికల్ అధికారి మల్లేశ్వరరావు, రజిత, జిల్లా పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యకర్తలకు ఐదు రోజుల శిక్షణ

- **హైరిస్క్ గర్భిణీల విషయంలో జాగ్రత్తలు పాటించాలి**
- **జిల్లా మాత శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ జయమాలిని**

హైదరాబాద్, జనవరి 6 (నిఘా న్యూస్): మహిళా గర్భం దాల్చిన నాటి నుండి గర్భవతి ఆరోగ్యంతో పాటు సుఖ ప్రసవం అయ్యేవరకు కృషి చేయాలని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ జయమాలిని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి ఆధ్వర్యంలో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో మాతా శిశు సంరక్షణను అనుసరించి నగరంలోని హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశపు మందిరంలో ఆరోగ్య కార్యకర్తలకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల జనవరి రెండవ తేదీ నుండి ప్రారంభించడం జరిగిందని, 9వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తెలిపారు. మాతా శిశు సంరక్షణతో పాటు, మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గించడమే ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. మహిళలు గర్భం

దాల్చిన వెంటనే వారిని దగ్గరలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని డాక్టర్లతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత, రక్తపోటు, గుండె అనారోగ్య సమస్యలు, శ్వాస సంబంధిత సమస్యలు, తదితర అనారోగ్య సమస్యలు ఉంటే ఆ గర్భిణీ స్త్రీని ప్రమాద (హైరిస్క్) గర్భిణీ స్త్రీగా పరిగణించాలని సూచించారు. ఆ గర్భిణీ స్త్రీ సుఖ ప్రసవం అయ్యేవరకు గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి తీసుకోవలసిన ఆరోగ్య చర్యలను వివరించి అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. 371 మంది ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రూపులుగా విభజించి ఐదు రోజులలో అందరికీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సభ్యులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ సంతోషిని, డాక్టర్ అఖిల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

అంబర్ పేట, జనవరి 6 (నిఘా న్యూస్): అంబర్ పేట ఎంసిహెచ్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు కోటి రూపాయలతో ఆసుపత్రిలో ఐదు బెడ్స్ అందుబాటులో ఉండే విధంగా, 4 షిఫ్టులు వైద్యులు పనిచేసే డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.కార్పొరేటర్ మాట్లాడుతూ డయాలసిస్ తో బాధపడుతున్న పేద రోగుల కోసం ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి ఇక్కడ డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్ డెంట్ దాక్షాయిని, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ నాగశ్రీ, డాక్టర్ చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నల్లకుంట డివిజన్ లోని నరేంద్ర పార్క్ కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ లో కొత్తగా డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను డివిజన్ కార్పొరేటర్ వై.అమృత సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర పార్క్ కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు హైమావతి ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, డోనర్స్ భారతీ రెడ్డి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

-అంబర్ పేట, జనవరి 6 (నిఘా న్యూస్):

పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో

నారాయణపేట, జనవరి 6 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని క్యాతంపల్లి గ్రామంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్ జయ రాములు పాఠశాలను ఫైళ్లను వంటగది తనిఖీ చేశారు. పాఠశాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు పాఠశాలను శుభ్రంగా పెట్టవలసిన అవసరం ఉందని ఉపాధ్యాయులకు సూచించారు. కాంపౌండ్ హాల్లో పిచ్చి మొక్కలను తొలగించి ప్రతిరోజు శుభ్రం చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

నారాయణపేట, జనవరి 6 (నిఘా న్యూస్): నారాయణపేట ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నేతలు

తూప్రాన్, జనవరి 6 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపల్ రెండవ వార్డు బుడగ జంగాల కాలనీ నుండి భారీగా బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అధ్యక్షతన తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ ఆధ్వర్యంలో తుంకుంట నర్సారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. పార్టీలోచేరిన వారిలో కె.చంద్రం, కె.నర్సింలు, సిహెచ్. సత్యం, సిహెచ్. వెంకటయ్య, సిహెచ్ నరేందర్, పి. రమేష్, సిహెచ్ యాదగిరి, పి.వసంత్, కె.రాజు, కె.సంజీవ్, ఏ ఆంజనేయులు, సిహెచ్. అజయ్, ఎస్.శంకర్, కె.రవి, ఈ సత్యనారాయణ ఎండి ఉమర్, దుర్గం నాగేష్, బొల్లునాగులు, బొంది సిద్ధిరాములు గౌడ్, దామోదర్ రెడ్డి, తిమ్మాపురం నర్సింలు, మామిండ్ల శ్రీనివాస్, ఎన్. శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్నవారు మాత్రమే వాహనాలు నడపాలి

మెటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ వాసుదేవ రావు

పెబ్బేరు, జనవరి 6 (నిఘా న్యూస్): రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని 18 ఏళ్లు దాటినవారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వాహనాలు నడపాలని పెబ్బేరు మెటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ వాసుదేవ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఎంవీఐ వాసుదేవ రావు మోడల్ స్కూల్ లో స్టూడెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించగా వారు కొన్ని ప్రదర్శనలను తయారు చేసి ట్రాఫిక్ నియామాలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు దాటినవారు మాత్రమే లైసెన్సు కలిగి ఉండి వాహనాలు నడపాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని చెప్పారు.

బైక్ పై వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీట్ బెల్టు వేసుకోవాలని చెప్పారు. మద్యం తాగి వెహికిల్స్ నగడపరాదని, బస్సులు, లారీలు నడిపే వారు పరిమితికి మించి వేగంగా వెళ్లకుండా ప్రయాణికులను కాని, సరుకులను కాని సురక్షితంగా గమ్య స్థాలనాలకు చేర్చాలని చెప్పారు. హెవీ వెహికిల్ నడిపేవారు తప్పకుండా హెవీ లైసెన్సు కలిగి ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించు కోవాలని సూచించారు. టాటా ఏస్ ఆటోలలో కూలీలను పరిమితికి మించి తీసుకెళ్లరాదని, ట్రాక్టర్లలో వ్యవసాయ కూలీలను తీసుకెళ్లకూడదని చెప్పారు. అనంతరం ప్రదర్శనల్లో గెలిచిన స్టూడెంట్లకు త్వరలో జడ్చర్లకు రానున్న మంత్రి పొన్నంప్రభాకర్ బహుమతులు అందజేసేలా చూస్తామని ఎంవీఐ వాసుదేవ రావు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్,విజయలక్ష్మి, చిన్నగోపాల్, మంగమ్మ, సుమిత్ర, హేమలత, సాహిత్య ఉదయ హఫీజ్,వేణుగోపాల్ పాల్గొన్నారు.

అనంతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నిరసన

అనంతగిరి, జనవరి 6 (నిఘా న్యూస్): మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యకలాపాలు అవలంబిస్తుందని విమర్శించారు. రైతులకు రైతు భరోసా 15లు ఎన్నికల సమయంలో ఇస్తానని చెప్పి ఒక సంవత్సరం గడిచాక ఇప్పుడు 12 వేలు ఇస్తామని చెప్పడం ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచింది. ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాలయాపన చేస్తు డైవర్శన్ రాజకీయాలు చేస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతుభరోసా 15 వేలు ఇవ్వాలి, లేదంటే బి ఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యండి అఫ్జల్,సీనియర్ పార్టీ నాయకులు పి. వీరయ్య,ఐతన బోయిన వెంకటేశ్వర్లు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భుక్యా బోస్, పోర్ల సత్యనారాయణ ప్రచార కార్యదర్శి ఎస్ డి సైదా, బెల్లంకొండ ఏడుకొండలు మన్నెం హరీష్ సొసైటీ చైర్మన్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం పనులను పరిశీలించిన జనార్దన్ రెడ్డి

వలిగొండ, జనవరి 6 (నిఘా న్యూస్): వలిగొండ మండలంలోని అర్రూరు గ్రామంలోని శివాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్ధన్ రెడ్డి పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త సోలిపురం శ్రీకాంత్ రెడ్డి పాల్గొని దేవాలయ అభివృద్ధి పనులను పురాతన శివలింగాన్ని దర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ జినకల దానయ్య మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు కనకాచారి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ ఆరూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కల్లెం బాల శంకర్ గౌడ్ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త వెలిమినేటి యాదగిరి చిలకమర్రి బ్రహ్మచారి ఓరుగంటి రామచంద్రం పిట్టల సుధాకర్ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్ వెలిమినేటి సంతోష్ పాండాల గణేష్ ఉడుత రామకోటి జినకల అశోక్ కల్లెం వీరస్వామి ఎర్ర మత్స్యగిరి జాడ నవీన్ బత్తిని నగేష్ పిట్టల శివ గోగుబిక్షం శాంతి పంతులు తదితరులు పాల్గొని సోలిపురం శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

రేణుక ఎల్లమ్మ.. నిత్యాన్న దాన సత్రం క్యాలెండర్ ఆవిష్కరణ

వేములవాడ, జనవరి 6 (నిఘా న్యూస్): వేములవాడ పట్టణంలో నెలకొల్పినజి అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర-2025 క్యాలెండర్ ను ట్రస్ట్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు హీరో తల్వార్ సుమన్ గౌడ్ హైదరాబాద్ కూకట్ పల్లిలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో గౌడ నిత్యాన్నదాన సత్రం నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిరోజు వచ్చే గౌడ భక్తులకు ప్రతిరోజు నిత్య అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ్ నిత్య అన్నదాన సత్రం ట్రస్టు చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ నిత్యాన్న దాన సత్ర క్యాలెండర్ ఆవిష్కరణ హర్షణీయమని అన్నారు. హీరో సుమన్ గౌడ్ వేములవాడలో ట్రస్ట్ ను ప్రారంభించడం జరిగిందని ట్రస్ట్ ఆధ్వర్యంలో 289 రోజులుగా నిర్విరామంగా భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గౌడ కులస్తులకు తక్కువ ధరలకే ట్రస్టు భవనంలో వసతి గదుల సేవలను అందిస్తున్నామని సూచించారు. మున్ముందు ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్ల ఏడుకొండలు గౌడ్, జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు వేముల నరసింహారావు గౌడ్, జై గౌడ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లారి సత్యనారాయణ గౌడ్, జై గౌడ సేన ప్రచార కమిటీ అధ్యక్షులు బొమ్మగంటి రామకృష్ణ గౌడ్, ఎల్ఐసి ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ ఆఫీసర్ మూర్ల కామేష్ గౌడ్, గౌడ సేన జాతీయ నాయకులు వేములవాడ గౌడ సత్రం సభ్యులు రామకృష్ణ గౌడ్, మల్లేశం గౌడ్, విక్రాంత్, రాజు గౌడ్, కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు

రహదారి భద్రత పై వాహనదారులకు పోలీసుల అవగాహన

ఇల్లందు, జనవరి 6 (నిఘా న్యూస్): జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి సారధ్యంలో ఇల్లందు సీఐ, ఎస్ఐ,సిబ్బంది తో కలిసి గోవింద్ సెంటర్ నందు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జనవరి ఒకటి నుండి జనవరి 31 వరకు జాతీయ రోడ్ భద్రత వారోత్సవాలు జరుగుతున్నాయని అన్నారు. దానిలో భాగంగా సోమవారం ఓవర్ స్పీడ్. రాష్ డ్రైవింగ్ తో అతివేగం ప్రమాదకరమని దానివల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.వాహనదారులు అతివేగంగా నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించడం జరిగింది. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు,నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడపరాదని,మానవ తప్పిదం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మితిమీరిన వేగం హెల్మెట్ లేకుండా ప్రయాణించడం రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ. ఎస్ఐ నాగుల్ మీరా. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా కలపను తరలిస్తే చర్యలు తప్పవు

గోకవరం, జనవరి 6 (నిఘా న్యూస్): గోకవరం మండలం లో క లప అక్రమ రవాణా చేస్తున్న నేరస్తుల నుండి అపరాధ రుసుము క్రింద నాలుగు లక్షల 25 వేల రూపాయల సొమ్ము వసూలు చేసినట్లు ఇందుకూరుపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బీవీ కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేంజి పరిధిలో ఉన్న అటవీ సంపదను ఎవరు దొంగలించకుండా చర్యలు తీసుకున్నామని ఎవరైనా అటవీ సంపదను దొంగలించి నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

శ్లోక ది స్కూల్ లో ఘనంగా నయన 2025

బాలాపూర్, జనవరి 5 (నిఘా న్యూస్): విద్యార్థులు పట్టుదలతో చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని శ్లోక ద స్కూల్ ఛైర్మెన్ పట్లోరి కృష్ణారెడ్డి అన్నారు. మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ క్రాస్ రోడ్ లోని నయన 2025 తో జరిగిన 7వ వార్షికోత్సవ వేడుకలకు స్కూల్ వైస్ ఛైర్మెన్, డైరెక్టర్ వెదిరే అశోక్ రెడ్డి లతో కలిసి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుల పట్ల ఉపాధ్యాయులతో పాటు తలిదండ్రులు కూడా సమయం కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు, వేషాధరణలు చూపరులను ఆకట్టుకున్నాయి.

వలిగొండ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ, జనవరి 6 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను మండల విద్యాధికారి ఎస్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు మండల అధ్యక్షులు సుర్కంటి అనిత, ప్రధానకార్యర్శి నాగిళ్ళ వెంకటేశ్వర్లు, ఉపాదక్షులు కనకదుర్గ, ఎ. శ్రీనివాస్, కోశాధికారి టి భిక్షపతి, నాయకులు కె సైదారెడ్డీ, పి.లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పై మాట తప్పిన ప్రభుత్వం

వలిగొండ, జనవరి 6 (నిఘా న్యూస్): వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించినారు. మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము,రైతు భరోసాపై అన్ని అబద్ధాలే మాట్లాడుతుందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను నిలదీయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయం మేరకు ధర్నా నిర్వహించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రైతులకు రైతు భరోసా 15 వేలు రూపాయలు ఇస్తా అని మాట ఇచ్చి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత ఇప్పుడు మాట తప్పి 12 వేల రూపాయల రైతు భరోసా ఇస్తా అనడం చాలా విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగాల వెంకన్న గౌడ్,మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, దేగల పాండు, మండల నాయకులు మమతా నరేందర్ రెడ్డి, మద్దెల మంజుల నాగరాజు, కొమిరెల్లి సంజీవరెడ్డి, సురకంటి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు అప్రోచ్, కొమురెల్లి బాలకృష్ణారెడ్డి, రమేష్ బొడిగె లింగస్వామి, గంగదారి ఆశయ్య, రామ్ చందర్, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్కాజిగిరి యాదవ యూత్ కన్వీనర్ గా సతీష్

మల్కాజిగిరి, జనవరి 6 (నిఘా న్యూస్): అఖిలభారత యాదవ మహాసభ మల్కాజిగిరి నియోజకవర్గం యూత్ కన్వీనర్ గా వినాయక్ నగర్ చెందిన కసర బోయిన సతీష్ యాదవ్ నియమితులైనారు. హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ ఎం విజయ్ కుమార్ యాదవ్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ యశ్వంత్ రాజు యాదవ్, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ బద్దుల బాబురావు యాదవ్,స్టేట్ జనరల్ సెక్రటరీ పోచబోయిన వినోద్ యాదవ్ నేషనల్ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ నాథ్ యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ మైల్ కోల్ మహేందర్ యాదవ్ తదితరుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ సాయికిరణ్ యాదవ్ రితేష్ యాదవ్ నవీన్ యాదవ్ పోచబోయిన పాల్గొన్నారు.

బుగ్గపల్లి తాండలో.. కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పెబ్బేరు, జనవరి 6 (నిఘా న్యూస్): కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు నిరుపేదలందరికీ ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం లో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్,మాజీ జెడ్పిటిసి వెంకట స్వామి, మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి,రామచంద్రయ్య గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్,స్థానిక నాయకుడు గోపాల్ నాయక్,గట్టు యాదవ్,టైలర్ రవి,రాఘవేందర్, బాలు, మంగ్యనాయక్, భీమ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో.. సైబర్ నేరాల పై పోలీసుల అవగాహన

ఉప్పల్, జనవరి 6 (నిఘా న్యూస్): షీ టీమ్స్ పై ఉప్పల్ కేంద్రీయ విద్యాలయం-2 లో విద్యార్థులకు ఉప్పల్ పోలీసులు, షి టీమ్స్ సంయుక్తంగా సోమవారం అవగాహన కల్పించారు. షీ టీమ్స్ ఉప్పల్ సబ్ ఇన్స్పెక్టర్లు చిరంజీవి, మధు ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమన్నారు. పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా వేధించినా ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 లకు, గాని లేదా షి టిమ్స్ -8712662111 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదన చెందకూడదని, మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టి సారించాల న్నారు. క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తాను

వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా

బాలాపూర్, జనవరి 6 (నిఘా న్యూస్): జిల్లాలోని ఆర్యవైశ్య మహాసభ సూచనల మేరకు పనిచేసుకుంటూ, ఎప్పటిలాగే అందరికీ అందుబాటులో ఉంటానని ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గంలో అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆయన భాద్యతలు చేపట్టిన నేపథ్యంలో అన్ని మండలాల ఆర్యవైశ్య సంఘాల శుభాకాంక్షలు తెలిపిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బాలాపూర్ మండలం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మాణం తుదిదశకు వచ్చిందని, రాబోయే మూడు నాలుగునెలల్లో అమ్మవారి ఆలయం ప్రారంభ కార్యక్రమం ఉంటుందని అన్నారు. మహాసభ పెద్దల సహాయ, సలహాలు తీసుకొని సంఘం అభివృద్ధి కోసం తన శక్తిమేరకు కృషి చేస్తానని అన్నారు.

మీకోసంలో ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

దరఖాస్తుదారులకు టీ, టిఫిన్ అందజేత

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జనవరి 6 (నిఘా న్యూస్): మీకోసం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) అర్జీలు పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మీకోసం కార్యక్రమం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రాజుతో కలసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల

సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించిన అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వారికి 84 అర్జీలను సమర్పించారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల నుండి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వస్తున్న దరఖాస్తుదారుల సౌకర్యార్థం జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆవరణలో టెంటు, కుర్చీలు, త్రాగునీరు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అల్పాహారం, టీ అందించడం జరుగుతుంది. ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికకు అధిక సంఖ్యలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన దరఖాస్తుల వస్తున్నందున ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి పరిష్కారం వేగవంతం చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో డిపిఓ కె.భారతీ సౌజన్య, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి ప్రసాద రావు, జిల్లా బి సి సంక్షేమ శాఖ అధికారి అనురాధ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.టీ.వి.బాల మురళీ క్రిష్ణ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతిశ్రీ, డ్వామా పి.డి బి.సుధాకర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు

సుమీర్ చంద్ జైన్

డోర్నకల్, జనవరి 6 (నిఘా న్యూస్): ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రైతులకు ఇచ్చిన ప్రతి హామీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తారని రైతు భరోసా ఎకరానికి 12 వేలు అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ఆదేశాలతో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు సుమేర్ జైన్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా 12 వేలు ఎకరానికి అందిస్తున్న అపర భగీరథుడు మనసున్న రైతు సంక్షేమం కోసం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ మహనీయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ 500 బోనస్ కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి ప్రభుత్వాన్ని పదికాలాల పాటు ప్రజలు ఆశీర్వదించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. డోర్నకల్ పట్టణ రైతులు రేవంత్ రెడ్డి, రామచంద్రు నాయక్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ

కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు మాద శ్రీనివాస్ శీలం శ్రీనివాస్ డోర్నకల్ పట్టణ ఉపాధ్యక్షులు ఎల్లవుల హరికృష్ణ గాయకుడు వీరభైన ఉపేందర్ రెడ్డబోయిన భాస్కర్ రెడ్డబోయిన శంకర్ సీనియర్ నాయకులు తార చందు ఫరీద్ డిటిపి మహేష్ ఎరువుల పవన్ గడ్డం ప్రవీణ్ మున్నా గ సకినాల వెంకన్న పచ్చిపాల గోపి. పచ్చిపాల నరేష్ కొండూరి నరేష్ వీరబోయిన రాజేష్ దాసరి నాని దాసరి శ్రీకాంత్ మామిడి నాగరాజు రైతులు దాసరి బిక్షం పండ్ల రాములు వీరబోయిన వెంకటేశ్వర్లు మహిళ నాయకురాలు కాంపాటి ఉపేంద్ర ఎల్లబోయిన నాగయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

మధిర, జనవరి 6 (నిఘా న్యూస్): లారీ డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు డిమాండ్ చేశారు. మధిర లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన లారీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను పరిగణలోకి తీసుకొని లారీ డ్రైవర్లకు రోజువారి వేతనం 800 రూపాయలు, కమిషన్ నూటికి ఆరు రూపాయలు చొప్పున ఇవ్వాలన్నారు. అదేవిధంగా బేటా రోజుకి వంద రూపాయలు ఇవ్వాలని, ట్రిప్పు మామూలు 200 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రోజులు తరబడి భార్యా, పిల్లలను వదిలేసి అంకితభావంతో పనిచేస్తున్న లారీ డ్రైవర్లకు వృత్తి రక్షణ కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె

విరమించేది లేదని, సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ల సంఘం మండల అధ్యక్షుడు రామాల జయరాజు సిపిఎం మండల, పట్టణ కార్యదర్శిలు మంద సైదులు, పడి కంటీ మురళి పాల్గొన్నారు.

మాటిచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డి

ముస్తాబాద్, జనవరి 6 (నిఘా న్యూస్): ముస్తాబాద్ మండల కేంద్రంలోని తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో రైతులకు అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సురేందర్రావు, నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత అరు గ్యారంటీలు మాత్రమే అమలు చేశారని ఎద్దేవా చేశారు. ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయలేదని,రైతు భరోసా 12 వేలు ఎకరాకు ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలుకు బలమైన ప్రతిపక్షంగా, ప్రజల గొంతుకగా నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సర్వర్ పాషా, కోడె శ్రీనివాస్,

మెంగని మనోహర్, శీలం స్వామి,రాజు భరత్,శ్రీనివాస్,యాదగిరి, శేఖర్, నరేష్, ఆంజనేయులు,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు, చెరువులను కాపాడండి

మేడిపల్లి మండల సిపిఐ

పార్టీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం

బోడుప్పల్, జనవరి 6 (నిఘా న్యూస్): మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీలో సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శిలు డి.దామోదర్ రెడ్డి, ఉమామహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడిపల్లి మండలంలో ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, ప్రభుత్వ భూములలో భూకబ్జాదారులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కొంతమందిని గుర్తించడం వలన చాలామంది పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. మరల ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని మరల పరిశీలించి లబ్ధిదారులను కంప్యూటర్ ఫీడ్ చేయాలని కోరారు. అలాగే జంట కార్పొరేషన్ లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కార్పొరేషన్ కమిషనర్లు చూసి చూడనట్లుగా వదిలేయడంతో కార్పొరేషన్లకు భారీగా ఆదాయం గండి పడుతుండడంతో వెంటనే ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. చర్యలు తీసుకొని ఎడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు వి బి బాలరాజ్, బాపరాజు, సిహెచ్.మాధవి, కే.మహాలక్ష్మి, దండు రమేష్, బి.ఐలయ్య, కొమురయ్య, ఎండి.అన్వర్, జి.నాగరాజు, కనకయ్య, ఇస్తారు, సోమరాజు, బొందయ్య, మహేశ్వరి, జ్యోతి, పి.ఆండాలు, భూతం నరేష్, దండు మదర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద పండ్ల మార్కెట్ కొత్తపేటలో ఉన్న గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ హమాలి కార్మికులు సిఐటియు నుండి ఏఐటీయూసీ లో చేరిన సందర్భంగా నిర్వహించిన ఆవిర్భావ సభలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

-అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 6 (నిఘా న్యూస్):

చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభంలో బిజెపి నేతలు

మేడ్చల్, జనవరి 6 (నిఘా న్యూస్): భారత ప్రధాని నరేంద్ర మోడీ దృఢ సంకల్పం వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 430 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో చర్లపల్లిలో నిర్మితమై సోమవారం జాతికి అంకితం అయినటువంటి చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భరత్ రెడ్డి, లచ్చిరెడ్డి, కౌన్సిలర్లు జగన్ గౌడ్, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, హంసరాని, మాజీ జెడ్పిటిసి శైలజ హరినాథ్, రాజు రెడ్డి, కృష్ణ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, మణిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభించిన కౌన్సిలర్ సరస్వతి

మేడ్చల్, జనవరి 06 (నిఘా న్యూస్): గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నాలుగవ వార్డ్ ఏ జీ కాలనీలో స్థానిక కౌన్సిలర్ అమరం సరస్వతి రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్ల పోచంపల్లి మెయిన్ రోడ్ లో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆల్టర్నేట్ గా ఈ రోడ్డు గుండా వెళ్లడానికి వీలు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా నాలుగో వార్డ్ లో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

రేవంత్ చిత్ర పటానికి పాలభిషేకం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి

ముస్తాబాద్, జనవరి 6 (నిఘా న్యూస్): ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా అమలు ప్రకటనపై సీఎం రేవంత్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. బాణా సంచా కాలుస్తూ, మిఠాయిలు పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా అమలు జరుగుతుందని రైతులు ఎవరు కూడా ఆందోళన పడవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో భూమి లేని రైతులకు రైతు భరోసా అమలు చేస్తామని ప్రభుత్వ స్పష్టంగా తెలియజేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో వస్తున్న ఆదరణ ఓర్వలేక ప్రతిపక్షాలు రైతులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, పార్టీ నేతలు, కార్యకర్తలు.

-అంబర్ పేట, జనవరి 6 (నిఘా న్యూస్):

బిజెపి సీనియర్ నాయకుడు, తిరుపతి గుప్తా గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బాగ్ అంబర్ పేట్ గురువాయూర్ శ్రీకృష్ణ మందిరంలో జరిగిన అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్స్పెక్టర్ అశోక్, కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి, భక్తులు.

-అంబర్ పేట్, జనవరి 6 (నిఘా న్యూస్):

చదరంగం పోటీల్లో సత్తా చాటిన జాహ్నవి

దమ్మపేట, జనవరి 6 (నిఘా న్యూస్): సత్తుపల్లి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన చదరంగం పోటీల్లో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో పదిమంది విజేతగా ప్రకటించగా అందులో ప్రథమ బహుమతిగా దమ్మపేట మండలం, రంగువారి గూడెం గ్రామానికి చెందిన పల్లెల గాంధీ ఆర్ఎంపీ డాక్టర్ కుమార్తె పల్లెల జాహ్నవి 8 తరగతి ప్రథమ బహుమతి అందుకున్నది. జాహ్నవిని పలువురు అధికారులు రాజకీయ నాయకులు ప్రశంసించారు.

సంగారెడ్డిలో వెంకటేశ్వర స్వామి రథోత్సవం

సంగారెడ్డి, జనవరి 6 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుమారుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి శ్రీ వైకుంఠపురం ఆలయం వరకు జరిగిన ఈ రథోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది. భక్తులు ఈ వేడుకలో అధిక సంఖ్యలో పాల్గొని, తమ ఆధ్యాత్మిక విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మహిళల కోలాటం, వివిధ దేవతల వేషధారణలు, ఇతర ప్రత్యేక ప్రదర్శనలు ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చింత సాయినాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు వరదాచార్యులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుక ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిందని, దేవ ఆరాధనలో మనసుకు ప్రశాంతత లభిస్తుందని వక్తలు తెలిపారు. ఈ మహోత్సవం భక్తుల భక్తి భావనకు ఓ నిదర్శనంగా నిలిచింది.

ఎమ్మెల్యే కార్యాలయం ముందు బిఆర్ఎస్ నిరసన

మధిర, జనవరి 6 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు,అరిగె శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.12వేలు ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం తహశిల్దార్ రాళ్లబండి రాంబాబుకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల భాస్కర్ రెడ్డి,గిరి, వంకాయలపాటి నాగేశ్వరరావు, వైవి అప్పారావు, రాంబాబు, సురేష్, ఐలూరి ఉమా మహేశ్వరరెడ్డి,తిమోతి, పరిటాల పూర్ణచంద్రరావు, బొగ్గుల వీరారెడ్డి,పెదనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

న్యాయం చేయాలని బంధువుల ఆందోళన



మధిర, జనవరి 6 (నిఘా న్యూస్): మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామానికి చెందిన నందిని అనే యువతి సోమవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మధిర పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల ఒక రెడీమేడ్ బట్టల దుకాణంలో పనిచేస్తున్న నందినిని ఇటీవల ఆ షాపు యజమాని పనిలో నుంచి తొలగించాడు. దీంతో మనస్థాపానికి గురైన నందిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆరోపించారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఇదే రెడీమేడ్ షాప్ లో పనిచేస్తున్న మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని రెడీమేడ్ వస్త్ర దుకాణం వద్ద మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సంబంధిత షాప్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

వరంగల్, జనవరి 6 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలోని రంగసాయిపేట 42వ డివిజన్లో వెల్దే ప్రదీప్ శాస్త్రి గురుస్వామి ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టే కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడి కట్టుకున్న అయ్యప్ప గురు స్వాములు ఎల్లమ్మ కంటి రాంబాబు మాధవ్ వలపు మని, సోమ మనోహర్, అనిల్, కంచ మల్లయ్య గురుస్వామి తదితరులు ఇరుముడి కట్టుకొని సోమవారం సీతారామచంద్ర స్వామి రంగశాయిపేట ఆలయం నుండి బుధవారం శబరిమలైకు చేరుకొని అయ్యప్ప దర్శనం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి నవీన్ రెడ్డి కరుణాకర్ రెడ్డి పస్తం బిక్షపతి ఇరుముడి కట్టుకున్న కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్

శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జనవరి 6 (నిఘా న్యూస్): సాయి హర్ష బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత బలరాం యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర డైరీని పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడిగాంధీ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్ యాదవ్, రాజ మోహన్ రావు ,జైపాల్ రెడ్డి, గణేష్ యాదవ్, ప్రేమ్ సాయి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఖో ఖో పోటీలకు నవ్య శ్రీ ఎంపిక

వరంగల్, జనవరి 6 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రంగశాయిపేటలో 8వ తరగతి చదువుతున్న నాంపెల్లి నవ్యశ్రీ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి అండర్-14 ఖో-ఖోపోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు వి.రామకృష్ణా రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ గోగు నారాయణ తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి 13 వ తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని కొల్హాపూర్ లో జరిగే జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

పంచాయితీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట, జనవరి 6 (నిఘా న్యూస్): అశ్వారావుపేట మండలంలో మద్దికొండ, నారంవారిగూడెంకాలనీ, అల్లిగూడెం, అశ్వారావుపేట గ్రామపంచాయతీలలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు నూతన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం ప్రారంభించారు. అల్లిగూడెం గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థలాన్ని విరాళం ఇచ్చిన మొడియం నరసింహులు కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మద్దికొండ, కొత్తనారం వారిగూడెం గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్లనిర్మాణానికి భూమిపూజ చేసారు. మొద్దులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పాఠశాల విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ అందించారు. గ్రామస్తులు గతంలో రచ్చబండ కార్యక్రమంలో కొత్తగా కరెంట్ లైన్ కావాలని ఎమ్మెల్యే కి తెలుపగా నిధులు మంజూరు

చేశామన్నారు. వారం రోజుల్లో అవసరం అయిన చోట విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. పాతనారం వారిగూడెం గ్రామంలో శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనం పరిశీలించి త్వరలో నూతన భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి వసతులు పరిశీలించారు. అల్లిగూడెం గ్రామంలో కరెంట్ స్తంబాలు రోడ్డు మధ్యన ఉండటంతో వెంటనే పక్కకు మార్చి గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ సతీష్ కుమార్ ఆర్ ఐలు కృష్ణ, పద్మావతి పంచాయతీ సెక్రటరీలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్ జేష్ఠ సత్యనారాయణ చౌదరి మొగళ్లపు చెన్నకేశవరావు జూపల్లి ప్రమోద్ సీఐ కరుణాకర్, ఎస్సై రాజు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదు

మాజీ ఎంపీపీ బాలు నాయక్

డోర్నకల్, జనవరి 6 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చకుండా రైట్ భరోసా ఎకరానికి 15 వేలకు కలిపిస్తానని 12 వేలకే కుదించి రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మవద్దని మాజీ ఎంపీపీ డిఎస్ బాలు నాయక్ అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో డోర్నకల్ మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులతో కలిసి నిరసన ధర్నా చేశారు. రైతులకు రైతు భరోసా 15, వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి 12, వేలకు కుదించడంపై రేవంత్ రెడ్డి సర్కార్ పై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బాలు నాయక్, మాట్లాడుతూ వరంగల్ డిక్లేషన్ లో రాహుల్ గాంధీ ప్రకటించిన 6 సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని. లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దించే వరకు పోరాటం చేస్తామన్నారు. డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, ప్రస్తావించక పోవడం దురదృష్టం అన్నారు. కేసిఆర్ ,కేటీఆర్ పై తప్పుడు ఆరోపణ చేస్తూ అసెంబ్లీని సమయం వృధా చేస్తున్నారని తెలిపారు. ఓం నమశ్శివాయ కార్యక్రమంలో

టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్. మాజీ సర్పంచ్ బానోతు పాండు నాయక్ తెలవండ తండా సర్పంచ్ గుగు లోతు శ్రీనివాస్ వెన్నారం సర్పంచ్ బోయినపల్లి వెంకన్న దుబ్బ తండా మాజీ ఉపసర్పంచ్ బాదావత్ మోహన్ చే రెడ్డి బిక్షం రెడ్డి సంజ్యల మధుసూదన్ రేపాకుల కృష్ణ. గౌస్ శంకర్ కస్నా తండా మాజీ ఎంపీటీసీ శంకర్ కోటి. నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

జన శ్రేణులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాను

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, జనవరి 6 (నిఘా న్యూస్): జనసేన పార్టీ తిరుపతిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా డివిజన్ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు. సోమవారం తురుపతిలో జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టి డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు, సంయుక్త కార్యదర్శులు, ఎన్నికల ముందు జనసేనలో చేరిన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలోని యాభై డివిజన్ లలో పార్టీని పటిష్టం చేస్తామన్నారు. సంక్రాంతి తరువాత డివిజన్ ల వారీగా పర్యటించి డివిజన్ కమిటీల నాయకులతో కలిసి స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్పోరేషన్ ఎన్నికలు ఏడాదిలో వచ్చే అవకాశం ఉన్నందున ఆ సమయానికి జనసేన అన్నివిధాల సిద్ధంగా ఉండేలా తయారు చేస్తామని ఆయన స్పష్టం చేసారు. గత ఎన్నికల్లో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్డీఏ కూటమి నాయకులను నామినేషన్ లు కూడా వేయనీయకుండా అడ్డుకుని అప్రజాస్వామికంగా ఏకగ్రీవం చేసుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో ప్రజాబలంతో ఎన్డీఏ కూటమి విజయం సాదింస్తామని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏ పార్టీకి ఎన్ని సీట్లు అనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజేపి అధ్యక్షులు నిర్ణయిస్తారన్నారుఆ మేరకు కూటమి సమిష్టిగా ఎన్నికల్లో నిలబడి వైసిపిపై

విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జనసేన కార్యకర్తలు, నాయకులకు ఏ చిన్న కష్టం వచ్చినా ఆదుకునేందుకు తాను ముందుండనట్లు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జనసైనికులుపై పెట్టిన కేసుల వివరాలు తెలిపితే న్యాయపరంగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలియ చేసారు. ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరి ప్రసాద్, పార్లమెంట్ పరిశీలకులు వెంకటేశ్వర్లు, ఆరణి శివ,ఆరణి మదన్, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, అధికారప్రతినిధి కీర్తన, రాయలసీమ కోఆర్డినేటర్ ఆకుల వనజ, కిరణ్ రాయల్, రాజా రెడ్డి, కార్పోరేటర్లు సికే రేవతి, కల్పనా యాదవ్, వరికుంట్ల నారాయణ జనసైనికులు, వీరమహిళలు తదితరలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నారాయణపురంలో నీటి సమస్యను పరిష్కరించాలి

చింతూరు, జనవరి 6 (నిఘా న్యూస్): చింతూరు మండలం తుమ్మల గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఉన్న సోలార్ ట్యాంక్ మోటర్ రిపేర్ అవడంతో గత రెండు నెలలుగా నారాయణపురం గ్రామస్తులు మంచినీటి సమస్యతో బాధపడుతున్నారని, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్ లు మాట్లాడుతూ నారాయణపురం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు గతంలో సోలార్ ట్యాంకులు వేసి పైపులైన్లు ఇవ్వడం జరిగిందని గత రెండు నెలలుగా వాటర్ ట్యాంక్ మోటారు రిపేర్ లో ఉందని అన్నారు. గ్రామస్తులు తుమ్మల గ్రామపంచాయతీ ఆఫీస్ అనేకమార్లు తిరిగి పంచాయతీ కార్యదర్శి కి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కి విన్నవించుకున్న సందర్భంగా పంచాయతీలో నిధులు లేవని, ఆ సమస్యను మీ పరిష్కారం చేయలేమని దర్శగా సమాధానం చెప్పినటువంటి పరిస్థితి ఉందని అన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత రాష్ట్ర సచివాలయం తర్వాత గ్రామ సచివాలయం ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటూ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు వెనువెంటనే పరిష్కారం చేస్తామని చెప్తున్న సందర్భంగా ఎక్కడి సమస్యలు అక్కడ పేరుకు పోవడం అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు. నారాయణపురం గ్రామంలో మంచినీటి సమస్యతోపాటు, వీధిలైట్లు వెలగడం లేదని, విద్యుత్ సమస్య కూడా ఉన్నదని తెలిపారు. గ్రామ

సచివాలయంలో నిధుల కొరత ఉంటే పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అధికారులే చేతులెత్తేస్తుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. తక్షణమే పంచాయతీ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని లేని పక్షంలో బుధవారం గ్రామస్తులతో ఐటిడి ఏ మందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మొట్టం రాజయ్య, పంతులు, రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్

తిరుపతి, జనవరి 6 (నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి అధ్యక్షులు, వై.నాగేశ్వరరావు యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగన్నాథం నువ్వు ముందు పదాలు పలువురు బిసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాజమండ్రి లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన సంగం అధ్యక్షులు లద్ధిక్ మల్లేష్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆఫీస్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర,జిల్లా నాయకులతో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు యాదవ్ ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం, లక్ష్మణ్ రావ్,బాబు, ఉన్మాన్ బిగ్,లీలావతి, సరోజిని, సూరి, ఉమాశంకర్,రామకృష్ణ, గోవింద్, శంకర్, నారాయణ మూర్తి,నక్క గోవింద రాజు,చంటి, సుబ్రమణ్యం మొదలైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు, బీసీ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్ కి బీసీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు 34 శాతం కి పెంపు, బీసీ భవనాలు నిర్మించడం,సీ యస్ గా బీసీ అయిన విజయానంద్ ని నియమించడం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బాధ్యతలని బీసీ అయినా పల్లా శ్రీనివాస్ ని నియమించడం,బీసీ లపై నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్నటువంటి ఆధారాభిమానాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. చట్ట సభలలో 50 రిజర్వేషన్ కల్పించాలి. కేంద్రంలో బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. 56 బి.సి.కులాల కార్పోరేషన్లుకు ఒక్కొక కార్పోరేషన్ కు 500 కోట్ల నిధులు కేటాయించాలి. బి.సి.ల కులగణన జరపాలి,ఎవరి కుల జనభా ఎంతో వారికి విద్యా,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ రంగాలలో వారికి అంత వాటాలు కేటాయించలి. బి.సి.లకు చట్ట సభలలో రిజర్వేష్లు కల్పించాలి, ప్రవేటు సంస్థలో స్థానిక బి.సి.యువతకు ఉద్యోగాలలో రిజర్వేష్లు కల్పించాలి. బి.సి.ప్రభుత్వ ఉద్యోగలకు ప్రమోషన్లు కల్పించాలి, యం.బి.సి. బి.సి.లకు కూడా కుల రక్షణ చట్టం తేవాలి. పి.జి.చేసే బి.సి.విద్యార్థులకు ఫీజు రియింబర్సుమెంట్ పథకం కొనసాగించాలి. ఇంతవరకు చట్ట సభలలో అడుగుపెట్టని కులాలకు పార్టీ పదవులలో, నామినేటెడ్ పదవులలో, యం.ఎల్.సి.రాజ్య సభలలో అవకాశం కల్పించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలి. బి.యస్.ఎన్.ఎల్, యల్.ఐ.సి.లను ప్రవేటీకరణ చేయరాదని పలు డిమాండ్లను కేంద్ర ప్రభుత్వంకు తెలియజేయాలని డిమాండ్ చేశారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి .జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 6 (నిఘా న్యూస్): నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టారని, పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ నమూనా గృహ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం కలిగి ఉన్న నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయల సహాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మూడు విడతల్లో లబ్ధిదారుడికి నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ హౌసింగ్ పీడీ చలపతిరావు, ఎంపీడీవో యాదగిరి, డి ఈ రవీందర్, ఏఈ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

రామచంద్రాపురం, జనవరి 6 (నిఘా న్యూస్): తెల్లపూర్ మున్సిపాలిటీ కొల్లూర్ గ్రామంలో కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ ఆధ్వర్యంలో పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో కొల్లూర్ గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి సంగారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్‌చెరు, జనవరి 6 (నిఘా న్యూస్): మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం పోచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం జాతర కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిక్షపతి, రాజు, నర్రా బిక్షపతి, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూరులో అయ్యప్ప పడి పూజ

కరీంనగర్, జనవరి 6 (నిఘా న్యూస్): కరీంనగర్ జిల్లా మనకొండూరులో అయ్యప్ప పడి పూజ కార్యక్రమము ఘనంగా కన్నుల పండుగగా జరిగింది. అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి దీవెనలు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

మహేశ్వరంపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి

- రూ.153కోట్లకు పైగా నిధులు విడుదల
- మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కేఎల్ఆర్

మహేశ్వరం, జనవరి 6(నిఘా న్యూస్): రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. చరిత్రలో ఎన్నాడూ లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ ఒక్క మహేశ్వరం నియోజకవర్గానికే రూ.153 కోట్లకు పైగా నిధులు కేటాయించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేక దృష్టి సారించారని కిచ్చెన్న అన్నారు. రైతురుణమాఫీ, భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉండటంతో కాంగ్రెస్ పై విమర్శలు గుప్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈనెల 26 నుంచి రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీ, ట్రిబుల్ ఆర్, ఉద్యోగాల భర్తీ, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. నాలుగవ పట్టణాభివృద్ధికి కలుపుకుని రూ. 4వేల కోట్లకు పైగా ఒక్క ఏడాదిలోనే మహేశ్వరం నియోజకవర్గానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి, బుడుమాల యాదగిరి, షేక్ జహంగీర్, చింత కింది నవీన్ గౌడ్, కెంచె లక్ష్మీనారాయణ మన్న రవి ఇక్బాల్ దిన్ ఖలీఫా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో...

నిండు ప్రాణాన్ని బలిగొన్న డాక్టర్ నిర్లక్ష్యం

వికారాబాద్, జనవరి 6 (నిఘా న్యూస్): వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. నవాబుపేట మండలం మాదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన స్వప్న రెండు రోజుల క్రితం మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆరోగ్యంగా ఉన్న శిశువు అర్ధ రాత్రి సమయంలో ఎక్కిళ్ళు అధికమై మృతి చెందడం జరిగింది. శిశువు ఎక్కిళ్లు ప్రారంభించినప్పుడు బాధిత కుటుంబ సభ్యులు విధి నిర్వహణలో ఉన్న చిన్నపిల్లల డాక్టర్ స్పందించలేదని ఆరోపించారు. బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఆసుపత్రి ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ ఈ సంఘటన దుఃఖకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటన పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శిశు మరణం విషయంపై విచారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, విచారణ చేయడం జరుగుతుందన్నారు.

కీసరగుట్ట చైర్మన్‌గా తటాకం నారాయణ

కీసర, జనవరి 6 (నిఘా న్యూస్): కీసరగుట్టలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ దర్శించుకొని, దేవస్థానం చైర్మన్‌గా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని చైర్మన్‌గా నియమితులైన తటాకం నారాయణ శర్మను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ కీసర గుట్ట అతి పురాతనమైన దేవాలయం అని, ఈ శివలింగంను శ్రీరాముడు స్వయంగా ప్రతిష్ట చేశారని ఇక్కడి శాసనాలు తెలుపుతున్నాయని ఆయన అన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కీసర గుట్టలో తాటకం వంశస్తులు ఈ గుడి ధర్మకర్తలుగా కొన్ని యేండ్ల నుండి కొనసాగుతు మహా శివారాత్రి నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కీసరగుట్ట దేవాలయం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి,కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం...

వికాస్ నీతి యాప్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి, జనవరి 6 (నిఘా న్యూస్): నియోజక వర్గం అభివృద్ధి ప్రజా సమస్యలు ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు వికాస్ నీతి యాప్‌ను ఆవిష్కరిస్తున్నట్లు మల్కాజిగిరి నియోజక వర్గం శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు. సోమవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి యాప్ ప్రారంభ ఉద్దేశాలను వివరించారు. మల్కాజిగిరి నియోజక వర్గం అంటేనే సమస్యల వలయంగా ఉన్న సమయంలో తాను ఎమ్మెల్యే గా ఎన్నికయ్యానని అన్నారు. ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను ఉన్నతాదికారులు, సంబంధిత మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు. శాసన సభలో గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ సమస్యలపై తాను ప్రస్తావించడం వలన పరిష్కారం అయ్యిందని, నార్త్ హైదరాబాద్ ప్రజలకు కు మెట్రో రైల్ ఆవశ్యకతను సభలో మాట్లాడానని దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి డిపిఆర్‌లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు.

పేద బ్రాహ్మణ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ పంపిణీలో అధికారులు అలస్యం ప్రదర్శిస్తున్నారని ప్రస్తావించిన వెంటనే బ్రాహ్మణ పరిషత్ కు వైస్ చైర్ పర్సన్ శైలజ రామయ్యర్ ను నియమించారు.రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా గళం వినిపిస్తే సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని, వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయంతో పేద ప్రజలు కష్టపడి కొనుకున్న ఆస్తుల %శ్రీ%పై హక్కును కోల్పోతారని ప్రస్తావించగా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడించింది.

అదే విధంగా తనకు ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు తన దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రైల్వే టోల్ గేట్ ల వద్ద ఆర్ యూ బిలు నిర్మించాలనే దృఢ సంకల్పంతో ఏడాది కాలంగా పక్కా ప్రణాళికతో అవసరమైన అన్ని అనుమతులు సంబంధిత శాఖల నుండి తీసుకు రావడంతో సక్సెస్ అయ్యానని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి చేశానని ప్రభుత్వ భూములు కబ్జా నుండి కాపాడేందుకు విశేషాంగ కృషి చేస్తున్నానని, మల్కాజిగిరి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్, అల్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం త్వరలోనే ఏర్పాటు చేస్తున్నందుకు గర్వంగా ఉన్నదని అన్నారు. ఇటీవల 8 కోట్ల రూపాయలను విద్యుత్ సంబంధిత సమస్యలు అనగా అదనపు సబ్ స్టేషన్ , కొత్తగా 100 ట్రాన్స్ఫార్మర్లు, 22 కిలోమీటర్ ల మేరకు త్రీ ఫేస్ వైరింగ్ మార్పిడి, గౌతమ్ నగర్

మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రజల దాహార్తి తీర్చేందుకు మహీంద్రా హిల్స్ లో భారీ 5 ఎంఎల్ రిజర్వాయర్ నిర్మాణానికి విశేష కృషి చేసి సాధించుకున్నాం. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై లోతుగా అధ్యయనం చేస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల సమస్య పై పోరాటం చేస్తున్నానని, తుర్కపల్లి గ్రామాన్ని వరద ముంపు నుండి కాపాడేందుకు ఆర్మీ బల్దియా అధికారులతో సమీక్ష నిర్వహించామని త్వరలో పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ళల్లో రేషన్ కార్డుల పంపిణి లో కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామని అన్నారు.

కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- యాదవ కార్పొరేషన్‌లో కురుమలను భాగస్వామ్యం చేయడం అన్యాయం
- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన నేతలు
- కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ

కరీంనగర్, జనవరి 6 (నిఘా న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షులు కడారి అయిలయ్య కురుమ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం, కానీ కురుమ కులం వేరు బీసీ బి సీరియల్ నెంబర్ 11, యాదవ కులం వేరు బిసిడి సీరియల్ నెంబర్ 33. ప్రస్తుతం కులాల వారిగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో కురుమ గొల్ల (యాదవ) కలిపి యాదవ కార్పొరేషన్ అని మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కురుమ కులం వేరు, యాదవ కులం వేరు ఈ రెండు కులాల మధ్యలో వివాహ/ పెళ్లి ఎలాంటి సంబంధాలు గాని, ఇతర సంబంధాలు బంధుత్వాలు కానీ లేవు. కురుమ కుల వృత్తి గొర్రెల పెంపకంతో పాటు దక్కన్ జాతి తెలంగాణ గొర్రెల ఉన్నిని కట్ చేయడం, ఆ ఉన్నితో దారం తయారు చేసి గొంగల్లు నేయడం, అమ్మకం. అలాగే గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాలు వూల్ బోర్డ్ కురుమలకు మాత్రమే ఉండేది. ఈ వృత్తి యాదవులు చేయరు. కానీ ప్రస్తుతం యాదవ కులం, కురుమ కులం ఒకటే అనే రీతిలో ఒకటే అనే పద్ధతిలో ఒకటే అనుకోని యాదవ కార్పొరేషన్ అని పెట్టి కురుమలను కూడా అందులోనే చూపించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గుర్తించి కురుమలకు వేరే కార్పొరేషన్, యాదవులకు వేరే కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం ఆడహాట్ కమిటీ అధ్యక్షుడు కడారి అయిలయ్య కురుమ, జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రె రాజు కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ, నగర కురుమ సంఘం అధ్యక్షులు కర్రె శ్రీనివాస్ కురుమ, విద్యా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు సేవెళ్ల కొమురయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాక్షులు ఈరల్ల విజయ్ కుమార్ కురుమ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పంబ్బాల్ల వీరయ్య కురుమ, సాయిళ్ళ రాజ మల్లయ్య కురుమ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో.. ఫేషియల్ రికగ్నైజేషన్ కెమెరా మాయం

ఫేషియల్ హాజరుపై సంగారెడ్డి జిల్లా నాగధర్ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన

నిజాంపేట్, జనవరి 6 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా నాగధర్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు గైర్హాజరవుతున్న మేగ్య నాయక్ టీచర్లను గాడిని పెట్టేందుకు పాఠశాల విద్యా శాఖ 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఫేషియల్ రికాగ్నైజేషన్ అటెండెన్స్ అమల్లోకి వచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో టీచర్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఆప్షన్స్ సైతం ఇచ్చింది స్మార్ట్ ఫోన్ ట్యాబ్ యాప్ ఇన్స్టాల్ చేసి కెమెరా ఆధారంగా స్కాన్ చేయగానే హాజరు నమోదు చేయడం దీని ప్రత్యేకత. ఈ మేరకు ప్రాథమిక పాఠశాలకు ట్యాబ్‌లు జియో సిమ్‌లు అందజేసింది.వెంటనే ఉపాధ్యాయులు యూనియన్ నిరసన వ్యక్తం చేశాయి. ఇంతలో ఏమైందో ఏమో గాని టీచర్ల ఎఫ్ఆర్ఎస్ యాప్ కనిపించకుండా పోయింది.దీనికి అదునుగా బడిలో పాఠాలు బోధించకుండా బ్యాంకులో రైతులకు రుణాలు ఇప్పించి రైతుల దగ్గర కమిషన్లు మింగుతున్న ఉపాధ్యాయుడు. చిట్టీలు ప్రైవేట్ ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఎల్ఐసి చిట్ ఫండ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ గా మారిన ఓ ప్రబుద్ధుడు ఉపాధ్యాయుడు ఎంఈఓ హెచ్చరించినా మారని వైనం. ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న పిల్లల తల్లిదండ్రులు ధ్వజమెత్తారు. వెంటనే ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోడిపందాలు నిర్వహిస్తే జైలు తప్పదు

సిఐ బత్తుల సత్యనారాయణ

ఇల్లందు, జనవరి 6(నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి చంద్రబాను ఆధ్వర్యంలో పోలీసులు హెచ్చరించారు సంక్రాంతి సందర్భంగా ఎవరైనా వ్యక్తులు జూదం,కోడిపందాలు పేకాట నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని. అలాగే ఎవరైనా ఫంక్షన్ హాల్ మామిడి తోటలు వంటి ప్రాంతాల్లో నిర్వహిస్తూ స్థలం ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడొద్దని హెచ్చరించారు.

ఆర్ కృష్ణయ్యను సన్మానించిన నాదెండ్ల భాస్కర రావు

అంబర్‌పేట, జనవరి 6(నిఘా న్యూస్): భారతీయ జనతా జనతా పార్టీ బీసీలకి పెద్ద పీఠం వేస్తుందని మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు అన్నారు. బీసీల నాయకుడు ఆర్.కృష్ణయ్యకు రాజ్యసభ సభ్యునిగా హెూదా కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు. హైదరాబాద్ అంబర్ పేట నియోజక వర్గానికి చెందిన జనసేన నాయకులతో కలిసి ఆయన ఆర్.కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి తెలుగుదేశం, జనసేన కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పుట్టి ప్రవీణ్ ముదిరాజ్, తూముకుంట నవీన్ కుమార్, అభిలాష్ గౌడ్, లోకేష్, గుంటి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని రాకను నిరసిస్తూ ఆందోళన

విశాఖపట్నం, జనవరి 6 (నిఘా న్యూస్): ఈనెల ఎనిమిదో తేదీన ప్రధాని నరేంద్ర మోడీ విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఉదయం స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. గాజువాక నుంచి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఉక్కు ఉద్యమ నేతలు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా రమణారావు

జర్నలిస్టులకు రైల్వే పాసుల కోసం కృషి : ఈటల

జూమ్ సమావేశం ద్వారా గవర్నర్ దత్తాత్రేయ అభినందనలు

ఎమ్మెల్యేలు జర్నలిస్టు సంఘాల నేతల శుభాకాంక్షలు

హైదరాబాద్, జనవరి 6 (నిఘా న్యూస్): తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎన్నికలలో ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షునిగా రెండవసారి కెవి.రమణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉత్కల్కర్ రాజేంద్రనాథ్ ను ఉప్పల లక్ష్మణ్ సారధ్యంలో, ఎన్నికల అధికారి మహమ్మద్ ఖాసిం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ జూమ్ సమావేశం ద్వారా అభినందనలు తెలిపి వివిధ జర్నలిస్టుల సమస్యలపై ఆయన మాట్లాడారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ జీతం లేని ఉద్యోగంతో ఒక సమయం అంటూ లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే వారే జర్నలిస్టులని, కొనియాడుతూ నిజమైన జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించే దిశగా, పార్లమెంటు సభ్యుడిగా జర్నలిస్టుల రైల్వే పాసుల కోసం కృషి చేస్తానని తెలిపారు. చార్మినార్ శాసనసభ్యులు మీర్ జుల్ఫికర్ ఆలీ, ఎన్.యు.జె మాజీ అధ్యక్షులు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ మెంబర్,

టీజేఏ, జాప్ గౌరవ సలహాదారుడు ఉప్పల్ లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, టిడిపి స్పోర్ట్స్ పర్సన్ డాక్టర్ ఏఎస్.రావు హాజరై నూతన కమిటీకి అభినందించి మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు మోహన్ యాదవ్, మహమ్మద్ గోరి, మహమ్మద్ ఖలీల్, హఫీజ్, షైక్ హసీనా, హబీబ్, హరీష్, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.సూర్యనారాయణ రెడ్డి, తమిళనాడు రాష్ట్రం నుండి ఎన్.యు.జే కన్వీనర్ రవి మీనాక్షిసుందరం, టీజేఏ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. నాట్య గురువులు నాగసుధా గోపాల్, సురేఖ ప్రసాద్, మాగంటి వసుధ, శిష్య బృందాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన రాబందులు

- నకిలీ కన్వర్షన్ పత్రం, నకిలీ పాస్ బుక్ తో రిజిస్ట్రేషన్
- మూడు కోట్ల భూమిపై కన్నేసిన మాఫియా
- రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

మధిర, జనవరి 6 (నిఘా న్యూస్): మధిరలో భూ మాఫియా రోజురోజుకి పెట్రేగిపోతుంది.తప్పుడు ధ్రువపత్రాలను సృష్టించి కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాలను దర్జాగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. గతంలో సాక్షాత్తు ప్రభుత్వానికి చెందిన ఎక్సైజ్ కార్యాలయాన్ని రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు డబ్బులు ఇస్తే ఏదైనా రిజిస్ట్రేషన్ చేస్తాం అనేది మరోసారి రుజువు చేశారు.గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సర్వే అధికారులు సర్వే చేసి, స్మశాన వాటికకి చెందిన స్థలమని హద్దులు కూడా ఏర్పాటు చేశారు.పక్క స్థలానికి చెందిన వారు వాటిని తొలగించి దర్జాగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మధిర పట్టణంలో 424 సర్వే నెంబర్ లో ప్రభుత్వానికి చెందిన హిందూ స్మశాన వాటికకి చెందిన 10ఎకరాల భూమితో పాటు, మరుగు నీరు వెళ్లేందుకు 40 అడుగుల నాలా ఉంది.పట్టణంలో రోజురోజుకీ భూములు ధరలు పెరిగిపోవడంతో భూ బకాసురులు ప్రభుత్వ స్థలాలపై కన్నేశారు.దాని పక్కనే 423/అ సర్వే నెంబర్లో మల్లెం లక్ష్మీబాయమ్మకి 240 గజాల స్థలంతో పాటు ఇల్లు ఉంది.ఈ ఇంటికి సంబంధించి కేవలం ఇంటి పన్ను కట్టిన రసీదు మాత్రమే ఆమె వద్ద ఉంది.అనేక సంవత్సరాలుగా ఆమె స్వాధీనంలోనే ఆ స్థలం ఉంది.దాని పక్కనే ప్రభుత్వానికి చెందిన స్మశాన వాటిక ఉండటంతో దానిని ఆక్రమించుకునేందుకు భూమాఫియా కన్నేసి ఆమె పేరుతో ఉన్న 240గజాలను 2,783గజాలుగా మార్చి దానికి నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వానికి చెందిన స్మశాన వాటికను, నాలాని గత సంవత్సరం సెప్టెంబర్ 20న ఆమె బంధువులకు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ చేయించేందుకు గతంలో వీఆర్వోలుగా పని చేసిన వారి వద్దకు వెళ్లి వారి వద్ద ఉన్న కాళీ పాత పాస్ పుస్తకాలను తీసుకొని వచ్చి వాటిపై 423/అ సర్వే నెంబర్ లో ఉన్న వ్యక్తి ఫోటో పెట్టి నకిలీ పాస్ పుస్తకాన్ని సృష్టించారు.అంతేకాకుండా 2012సంవత్సరంలో మధిరలో ఒక్క కన్వర్షన్ కూడా కాలేదని రెవెన్యూ అధికారులు చెప్పారు.దీని ప్రకారం ఆ స్థలానికి కన్వర్షన్ లేకపోయినా, పాత కన్వర్షన్ పేపర్ ను ట్యాంపరింగ్ చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వాటిని చూపించి ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన మధిర పట్టణంలో ప్రభుత్వ స్థలాన్ని భూ మాఫియా దర్జాగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం సంచలనంగా మారింది.గతంలో మధిర మెయిన్ రోడ్లో ప్రభుత్వానికి చెందిన ఎక్సైజ్ కార్యాలయాన్ని ఒక వ్యక్తి నకిలీ ధ్రువపత్రాలు పెట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంగతి విధితమే.అప్పట్లో అది పత్రికలో రావటంతో సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి,ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.తాజాగా భూమాఫియా ప్రభుత్వ స్థలాన్ని కొల్లగొట్టేందుకు కొత్త అవతారం ఎత్తింది.రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉన్న రాజకీయ నాయకులు ప్రభుత్వ స్థలాలపై కన్నేసి వాటికి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాలను కాజేస్తున్నారు.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి స్మశాన వాటికను రిజిస్ట్రేషన్

చేయించుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని నకిలీ ధ్రువపత్రాలు సృష్టించినందుకు చీటింగ్ కేసు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇటీవల జరిగిన మధిర మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని మధిర మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.అయినా కూడా దీనిపై రెవెన్యూ అధికారులు కానీ, మున్సిపల్ అధికారులు కానీ నోరు మెదపడం లేదు. అక్రమ రిజిస్ట్రేషన్ వెనక భారీ స్థాయిలో నగదు చేతులు మారినట్లు పట్టణంలో బహిరంగంగా ఆరోపణ వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ దీనిపై విచారణ చేస్తే మరిన్ని భూ కుంభకోణాలు బయటికి వస్తాయని ప్రజలు భావిస్తున్నారు.

423/అ సర్వే నెంబర్లో భూమి లేదు : తహశిల్దార్ రాంబాబు

423/అ సర్వే నెంబర్లు ఎటువంటి వ్యవసాయ భూమి లేదని తహసిల్దార్ రాంబాబు తెలిపారు.అదే విధంగా ఖాతా నెంబరు 337 పట్టాదారు పాస్ పుస్తకంలో సంబంధిత వ్యక్తుల పేర్లు లేవని ఆయన తెలిపారు. స్మశాన వాటికకి చెందిన భూమిని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com